కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

జిహెచ్ఎంసిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 31 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 31 జనవరి 2025



# జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

● రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

**న్యూఢిల్లీ, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది.ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

# మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



# హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

**న్యూఢిల్లీ,30 (పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. హిమాచల్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

# కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం



**లక్నో, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి. జనవరి 19న తొలి అగ్నిప్రమాదం జరిగింది. తాజాగా, గురువారం సెక్టార్-22 ప్రాంతంలో మంటలు చెలరేగి ఇప్పటికే అనేక టెంట్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. సీనియర్ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ విషాధ ఘటనలో 30 మంది మరణించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించింది. వాస్తవానికి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అనధికారిక సమాచారం. జనవరి 19న జరిగిన కూడా అగ్ని ప్రమాదం జరిగి సుమారు18 టెంట్లు దగ్ధమయ్యాయి. మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు జరిగాయి. వీటిలో తొక్కిసలాటే అత్యంత విషాదకర ఘటన.మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది.

# ఉపాధి పనుల్లో అపశృతి

● బండరాళ్లు పడి తల్లీ కూతుళ్ల మృతి
● ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి



**సిద్దిపేట, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు పడి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన అక్కన్నపేట మండలంలో గురువారం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలోని గుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో బండరాళు కూలి కందారపు సరోజన (50), తన కూతురు అన్నాజి మమత (35)లపై పడడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందారు. ఐదుగురికి పలు గాయాలయ్యాయి. రోజువారీ గానే ఉపాధి హామీ పనులకు వెళ్లి పనులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కింద ఉన్న మట్టి కదిలి బండరాళ్లు మీద పడడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు పనిచేస్తున్న ఐదుగురు కూలీలకు గాయాలు కావడంతో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వాసాల సతీష్, సీఐ కొంద్ర శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరిని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న క్రమంలో పని ప్రదేశాన్ని ప్రమాద పరిస్థితుల్లో ఉందో లేదో అని గమనించకుండా వివరాలు 2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు






# అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా : హరీశ్‌రావు

**హైదరాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

● ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
● సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
● విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



**న్యూఢిల్లీ, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రా రంభం కానున్నాయి.తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. వివరాలు 2లో

# పంజాబ్ సిఎం నివాసం వద్ద పోలీసుల మోహరింపు

- ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి



# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగ తంగా విచారణకు హాజరుకావాలని భుజంగరావు, రాధాకిషన్ రావుకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే అనారోగ్య కారణాలతో రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం హైకోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో భుజంగరావు రేపు (శనివారం) ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.



# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు**

**నిజామాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు.



ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# పంజాబ్ సిఎం నివాసం వద్ద పోలీసుల మొహరింపు

**- ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి**



**న్యూఢిల్లీ,30 (పీసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలోని పంజాబ్ (ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసం వద్ద పోలీసు బలగాలు మోహరించారని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించేందుకు వచ్చారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ' ముఖ్యమంత్రి నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. కానీ, భాజపా చేసిన తప్పులను, ఆ నేతలను మాత్రం పట్టించుకోవడం లేదు. పట్టపగలే ఆ భాజపా నేతలు డబ్బు, పాదరక్షలు ఇలా వస్తువులను ప్రజలకు పంచేందుకు వెళుతున్నారు. అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటి పైకి రైడ్ చేసేందుకు వచ్చారు' అని ఆతిశీ ఆరోపించారు. పోలీసుల మోహరింపులపై స్పందించిన ఆప్ నేతలు.. భాజపాపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మరోవైపు.. ఈ ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు స్పందించారు. తాము సీఎం నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదన్నారు. సి-విజిల్ పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు కోసం రిటర్నింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని పోలీసు బృందం పంజాబ్ సీఎం నివాసానికి రావాల్సి వచ్చిందని పోలీసు ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. అయితే.. అక్కడున్న భద్రతా సిబ్బంది పోలీసుల బృందాన్ని దర్యాప్తు చేసేందుకు అనుమతించలేదని తెలిపారు.

# ఉపాధి పనుల్లో అపశృతి

(మొదటి పేజీ తరువాయి)

ఫీల్ అసిస్టెంట్ వెంకటస్వామి పని చేయించడాన్ని స్థానికులు ఆయన పనితీరును తప్పు పట్టారు. ఉన్నతాధికారులు కూడా జరుగుతున్న పనిని పర్యవేక్షించకపోవడం వల్లనే ఈ ఘోర ప్రమాదానికి దారితీసిందని నాయకులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ మను చౌదరితో మాట్లాడినట్టు వెల్లడించారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించి తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా కల్పించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘటనపై కలెక్టర్ మను చౌదరితో చరవాణిలో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతి చెందిన ఇద్దరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# జిహెచ్ఎంసిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

**- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కులగణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనే అంశంపై స్పందించిన ఆయన.. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల వైఫల్యం కారణంగానే కొంతమేరకు పథకాలు లబ్దిదారులకు అందడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్ఠానం వద్దకు పంపించామని తెలిపారు.



# విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. ఐజీతీజీ ంణణజీసలిజీ : సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు

# సికింద్రాబాద్‌లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

**హైదరాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 24 కిలోల గంజాయి చాక్లెట్లను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి కూకట్‌పల్లికి తరలిస్తుండగా వీటిని పట్టుకున్నామని, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గోర్ సాహను అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల హాస్టళ్లు ఎక్కువగా ఉండే కూకట్‌పల్లి ప్రాంతంలోని ఓ టీ స్టాల్‌లో ఈ ముఠా గంజాయి చా÷-లకెట్లు విక్రయిస్తు?న్నట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని అంచనా.

# నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

# పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

- **పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం**
- **బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం**

**హైదరాబాద్, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్దతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. గురువారం నాడు, బెంగుళూర్ లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్ లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం , పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషాయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించింది. కేరళ ప్రభుత్వం కూడా తన రాష్ట్ర విద్యాశాఖలో ఏ.ఐ టూల్స్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని ఈ బృందం పరిశీలనలో గుర్తించింది. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏ.ఐ ఆధారిత విద్యను ప్రవేశ పెట్టడానికి తెలంగాణ సమగ్ర ప్రణాలికను రూపొందిస్తోంది. డిజిటల్ ఇనిషియేటివ్స్, ప్రాథమిక స్థాయిలో అభ్యసన నైపుణ్యాల పెంపు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్నేహపూర్వక అభ్యసన పద్దతుల్లో సహాయం అందించడం రంగాల్లో ఈ ప్రణాళిక ను రూపొందిస్తున్నారు.

## ప్రజలకు స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ

**● పాఠశాల కరస్పాండెంట్ రాజ్ మహమ్మద్..**



**చిట్యాల, జనవరి 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ గారి యొక్క 77వ వర్ధంతిని చిట్యాల మండల కేంద్రం లోని కాకతీయహైస్కూల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని భారతదేశానికి బ్రిటీష్ వాళ్ళ క్రూర పాలన నుండి భారత ప్రజలకు స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టిన గొప్ప మహానీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు అందుకనే విద్యార్థులారా మనమంతా జాతిపిత అడుగుజాడల్లో నడిచి అహింస సిద్ధాంతాన్ని పాటించి ప్రజాస్వామ్య భారతదేశాన్ని కాపాడుకోవాలని ఈనాటి బాలరే రేపటి బావిభారత పౌరులు మీరు ఈ సమాజానికి సేవ చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**● యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్**



**చిట్యాల, జనవరి 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గారి పై కేంద్ర హెూమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించి కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు.. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్. మాట్లాడుతూ తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని. అన్నారు ప్రజా యుద్ధ నౌక గద్దర్ కి పద్మ శ్రీ అవార్డును ప్రకటించాలని యూత్ కాంగ్రెస్ నుంచి డిమాండ్ చేస్తున్నమని అన్నారుఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు బొమ్మ చంద్ర కిరణ్, గోల్కొండ నాగరాజు, అల్లంరాజు , మెరుగు వెంకటేష్, శ్రీకాంత్, సుమన్, రమణకుమార్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు..

**● మండల అధ్యక్షులు అల్లం రవీందర్**



**చిట్యాల, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందనిచిట్యాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారుభూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకుచిట్యాల మండలం ఏలేటి రామాయపల్లి గ్రామంలోనూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా: నరిగె అశోక్ఉపాధ్యక్షులు: తుమ్మ మహేందర్ఏలేటి వెంకన్నప్రధాన కార్యదర్శి: గుర్రే రాజయ్యకార్యదర్శి : కంచు రవీందర్ కోశాధికారి : ఉమ్మనవేని రాజుకార్యవర్గ సబ్యులు కొత్తూరు మహేందర్ ఏలేటిసురేందర్ ఉమ్మనైన రాజయ్య కొత్తూరు కొండల్ రెడ్డి యూత్ కమిటీ అధ్యక్షులు : ఉమ్మన వేణి కుమార్ఉపాధ్యక్షులు కంచు మహేష్:ప్రధాన కార్యదర్శి కొడారిబాలకృష్ణ: ను ఎన్నుకోవడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు పిట్ట సురేష్ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండరాజేందర్ గౌడ్ మడికొండ రవీందర్రావుయూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ ఏలేటి రాజు మర్రి నరేష్ మాజీ మార్కెట్ డైరెక్టర్ దామేరరాజ్ కుమార్ పెరుమాండ్ల రవీందర్ గౌడ్. ఆరేపెల్లి సమయ్య చిలుముల. రమణాచారి.నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి

**కరీంనగర్,జనవరి30 (పీసీ డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు పీవీ రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలోని జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, ఆర్ దేవేందర్ రెడ్డి, కల్లె పల్లి లక్ష్మయ్య, పెంచాల లక్ష్మన్ రావు, ఆర్ ప్రభాకర్, గంజి స్వరాజ్ బాబు, బెతి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతు అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులు గాంధిజీ అని, ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్మున్ని ఆదర్శంగా తీసుకోవాలి ,గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడస్తు అయన ఆశయాలను కొనసాగించాలి ,సత్యం,అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడు.జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ గొప్ప యోధుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పర్లపల్లి వేణుగోపాల్, తూమికి పవన్ కుమార్, కె అజయ్ చక్రవర్తి, కొత్త ప్రకాశ్, దాసరి రాంరెడ్డి, బి శివ కుమార్, కె కొత్తకొండ పర్శరామ్ , ఎం ప్రతాప్, రమణ రెడ్డి, అవినాశ్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.



## రైల్వే డిఆర్ఎంను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**● కాజీపేటలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసిన ఎంపి ● 1 ఎకరం రైల్వే భూమిని TSRTC బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలని అభ్యర్థించిన ఎంపి**



**హనుమకొండ, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ గారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రయాణికులు రైలు ప్రయాణాల తర్వాత వారి గ్రామాలకు చేరుకోవడానికి %=ుజ% బస్సులపై ఆధారపడతారని, ఇక్కడ నూతన బస్టాండ్ ఏర్పాటు చేస్తే వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు చిన్న తరహా పరిశ్రమల వారి రోజువారీ ప్రయాణానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసారు. ఇటీవల %ూణ=వీ%, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు మరియు %=ుజ% రీజనల్ మేనేజర్‌తో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఖాళీగా ఉన్న రైల్వే భూమిని గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ నిర్మించాలని ప్రజలు కోరుతున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు . కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 1ఏకార రైల్వే భూమిని %ుూ=ుజ% కి కేటాయించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ రైల్వే బోర్డుకి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.

## హన్మకొండ డిఐఓకు వినతి పత్రం ఇచ్చిన ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం

**● ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి**



**హనుమకొండ, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ డిఐఓ కార్యాలయం లో హనుమకొండ డిఐఓ గోపాల్ కి వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని హనుమకొండ డిఐఓ గోపాల్ కి ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, లెక్కల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, జనగాం శివ, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, జయపాల్ రెడ్డి డబ్బటా మహేష్, వెంకట్, కనకరాజు, బిక్షపతి, శ్రీరామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, రుక్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి కాంగ్రెస్ పెద్దపీట

**● ధర్మసాగర్ మండలానికి కొత్త 108 అంబులెన్స్‌ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**






**హనుమకొండ, జనవరి 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** పేదలకు వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, దీని ఫలితంగా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం ధర్మసాగర్ మండలంలో ఉన్న 108 అంబులెన్సు వాహనం తరచూ రిపేర్లకు వస్తూ బాధితులకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతుండడంతో పాత అంబులెన్సు స్థానంలో నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధర్మసాగర్ మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు సత్వరమే అంబులెన్స్?? సేవలను అందించేందుకు నూతన 108అంబులెన్సు వాహనాన్ని మంజూరు చేయించినట్లు వెల్లడించారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీ హెచ్ సీ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కోరగా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలియజేశారు. వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గం లోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో 3 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.అడిగిన వెంటనే నూతన అంబులెన్సు వాహనాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాకి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్**
**- సీరోల్ మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి**



**సీరోల్, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం చింతపల్లి గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశానుసారంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మహబూబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావతు సుధాకర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జెరిపోతుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. సొసైటీ డైరెక్టర్ భూక్యా సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవుల నరేష్ సీతారాములు పామర్తి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మండల స్థాయిలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

**టీచర్స్ ఫోరం జిల్లా కోశాధికారి వెంపటి విజయ్ రాజ్**



**కురవి, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎఫ్ పి ఎస్ టి (ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్) , తెలంగాణ వారు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి కురవి మండలం లో రేపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురవిలో రేపు అనగా 31.01.2025 మధ్యాహ్నం 1:30 నిమిషాలకు జరుగును. కురవి మండలంలోని అన్ని పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో ప్రథమంగా వచ్చిన టాప్ ముగ్గురు విద్యార్థులు రేపు మండల స్థాయి పరీక్షలో పాల్గొనాలని కురవి ముండల ఇన్చార్జి ముత్యాల శ్రీధర్ తెలిపారు. రేపు మండల స్థాయిలో గెలుపొందిన టాప్ ముగ్గురు విద్యార్థులు 04.02.2025 న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనవచ్చునని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా కోశాధికారి వెంపటి విజయ్ రాజ్ తెలిపారు.

## రైల్వే డిఆర్ఎంను కలిసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఎంపీ కావ్య





**హనుమకొండ, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ సికింద్రాబాద్ లోని. రైల్వే భవన్ లో రైల్వే డిఆర్ఎం బర్తేష్ కుమార్ జైన్ ని అడిషనల్ డి ఆర్ ఎం గోపాలన్ ప్రంజన్ తో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కలిశారు. ఇటీవలే కాజీపేట రైల్వే స్టేషన్ ఆవరణలో నూతన బస్ స్టేషన్ నిర్మాణం కోసం రైల్వే అధికారులు పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రైల్వే అధికారుల నివేదికను పునః పరిశీలించి వీలైనంత త్వరగతిన బస్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేయాలని కోరారు ఎమ్మెల్యే, ఎంపీ రైల్వే డిఆర్ఎం సానుకూల దృక్పథంతో స్పందించి రైల్వే బోర్డ్ కి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, జనవరి 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మపురి నియోజకవర్గ సామాజిక ఉద్యమకారులు(కాంగ్రెస్ నాయకులు) గజ్జల స్వామి భార్య గజ్జల వసంత Ex.ZPTC పెగడపల్లి గారు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించినందున పెగడపల్లిలోని వారి స్వగృహంలో గజ్జల స్వామి ని పరామర్శించి వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి



**కరీంనగర్ టౌన్, జనవరి 30(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఅర్ ఆదేశాల మేరకు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు – 420 రోజుల అయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా, ఈ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణారావు గారు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు,నగర అధ్యక్షులు చల్లా హరి శంకర్, బీఆర్ఎస్వి నాయకులు పొన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జనవరి 30(పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల పట్టణానికి చెందిన బొగ సాయి ఇటీవల దుబాయ్ లో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి



**గంగాధర, జనవరి 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్‌లో ఈరోజు గాంధీ రోడ్ లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ వైశ్యసేవా కేంద్రం అధ్యక్షులు చిదురసురేష్ కన్యకా పరమేశ్వరి చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా అవొపా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చకిలం సప్న రాష్ట్ర మహాసభ ఈసీ మెంబర్ జానీ శ్రీను జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు నవీన్ కైలాస్ రాజకీయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీధర్ కరీంనగర్ జిల్లా కోశాధికారి పడకంటి శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించిన అడిషనల్ డీజీపీ

**హనుమకొండ, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణాన్ని అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన భవనంలో అధికారుల కార్యాలయాలు, ఫర్నిచర్, కనీస వసతులపై అడిషనల్ డీజీపీ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుకి అడిషనల్ డీజీపీ సూచించారు.



## అహింస వాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన ఉద్యమ నేత మహాత్మా గాంధీ

- గాంధీని చంపిన గాడ్సేను పూజించేవారు

### తమ భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్నారు



**కరీంనగర్ టౌన్, జనవరి 30(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ..ఆనాడు ఉప్పు సత్యాగ్రహంతో అహింసా మార్గంలో ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి నాందిపలికిన మహా నాయకులు మహాత్మా గాంధీ గారు, ఈ దేశాన్ని ఆక్రమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు ఏవో హ్యూమ్ తో గారితో కలిసి ఉద్యమాన్ని నడిపి ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అందించిన మహాత్మా గాంధీ అని, ఆ మహానేతను చంపిన కాటిసీను పూజిస్తూ నేడు ఈ దేశంలో కొంత మంది దుర్మార్గులు వారి భావజాలాన్ని దేశ ప్రజలపై చూపించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని వారి ఆశ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి , శ్రవణ్ నాయక్ ,గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, అహ్మద్ అలీ, విక్టర్ ,వెన్న రాజ మల్లయ్య, కల్వల రామచందర్, నిహాల్ ,వంగల విద్యాసాగర్ ,నాగుల సతీష్, పడిసెట్టి భూమయ్య, సలీముద్దీన్ ,సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజ్ కుమార్, మంద మహేష్ ,పర్వత మల్లేశం, చాంద్, ఇమ్రాన్, జీడి రమేష్, స్వప్న శ్రీ ,వాసిం, హసీనా, ముల్కల కవితయోన, హస్తపురం తిరుమల, ఇన్నారెడ్డి ,సిరిపురం నాగప్రసాద్ లావణ్య, సుంకరి గణపతి ,దిండిగాల మధు, చింతల కిషన్ ,మూల జయపాల్ , ముక్క భాస్కర్, జొన్నల రమేష్, బాశెట్టి కిషన్, బండి శరణ్య ,మాలోతు మహాలక్ష్మి, భాకరపు శివయ్య, పాష, శిల్ప, పాల్గొన్నారు.

## సర్వోద సేవ సమితి,కరీంనగర్‌లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**గంగాధర, జనవరి 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు గాంధీ మహాత్ముడు ఆశ్రమ జీవనం గడిపిన రోజుల్లో ఆశ్రమ మరియు దాని చుట్టూ పరిసరాల పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవాడని స్వయంగా తానే శుభ్రపరిచే వాడని ప్రతి ఒక్కరము స్వచ్ఛతను పాటించడమే గాంధీజీ కి అర్పించే ఘనమైన నివాళి అని సర్వో దయ సేవ సమితి అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఉదయం స్థానిక కార్కాన గడ్డ చౌరస్తా లోని గాంధీ విగ్రహానికి ఖాదీ దారం తో చేసిన దండను వేసి స్వచ్ఛ భారత్ పై నినాదాలు చేశారు. తదనంతరం సర్వోదయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతు గాంధీజీ గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ ను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా కూడా భహిరంగ మల,మూత్ర విసర్జన లేకుండా ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు కట్టించారని కావున మనమందరం మన ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇటీవలే జిల్లా అవొపా అధ్యక్షునిగా ఎన్నికైన కొమురవెల్లి వెంకటేశం మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వలన గాలి, నీరు, నేల విపరీతంగా కలుషితమై క్యాన్సర్, నాడీ మండల వ్యాధులు, కిడ్నీ సమస్యలతో అనేక మంది భాధ పడుతున్నారని ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని మా నుకుంటేనే మనం ఆరోగ్యంగా జీవించ గలుగుతామని గాంధీజీ పట్ల గౌరవ సూచకంగా ప్లాస్టక్ సంచుల వాడకాన్ని ఇకనుండి మానేద్దామని అన్నారు.తదుపరి 2 నిముషాలు మౌనం పాటించడమైనది. ఇట్టి కార్యక్రమంలో సర్వోదయ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట లక్ష్మణ రావు, అసోసియేటెడ్ అధ్యక్షులు గంజి స్వరాజ్య బాబు. ప్రధాన కార్యదర్శి సామ నారాయణ, ఉపాధ్యక్షులు మంచాల కిషన్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ అధ్యక్షులు ఉప్పల రామేశం మరియు కొమురవెల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో త్యాగాల తల్లి మత రామ బాయి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

- నిర్వహణ :సింగూరు పూర్ణిమ పాండు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 30,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి దయర్ గూడ లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో త్యాగాల తల్లి మత రామబాయి అంబేద్కర్ 127 జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 1 నుండి 7 తారీకు వరకు వారం రోజుల పాటు సింగూరు పూర్ణిమ పాండు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమ్మ రామబాయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సింగూరు పూర్ణిమ పాండు ప్రకటనలో తెలిపారు, దయర్ గూడా లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో నిత్య మాలధారణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని తల్లి చేసిన త్యాగలను స్మరించుకుందాం అని అన్నారు. బాధను దిగమింగుకుంటు భర్తను చదివించిన గొప్ప మాతృ మూర్తి అమ్మ రామబాయి అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో సింగూరు పాండు, బేగారి నర్సింహా, దళిత రత్న మద్దెల గిరి, రాజేష్ పాశ్వాన్,పసులది రాములు, బాయిర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.




## కోటేశ్వర స్వామి భక్తుల కోసం, బట్టలు మార్చుకునే గదులు, ముత్రశాల కోసం,విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎంపీపీ కొనుగోటి శ్రీనివాసరావుతో కలిసి భూమి పూజ



**వెల్గటూర్, జనవరి 30 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో గురువారం రోజున ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రానున్న శివరాత్రి సందర్భంగా కోటిలింగాల గ్రామంలోని కోటేశ్వర ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మెగా కంపెనీ నిర్మించబోయే బట్టలు మార్చుకునే షేడ్,టాయిలెట్లు,మరియు ఇతర నిర్మాణాల కోసం మాజీ ఎం.పీ.పీ.. పొనుగోటి శ్రీనివాస్ రావు,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డితో కలసి భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించార. మాట్లాడుతూ మెగా కంపెనీ దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టాయిలెట్లు,బట్టలు మార్చుకునే ప్రత్యేక షెడ్లను మెగా కంపెనీ నిర్మిస్తుందని ఆయన అన్నారు.సాధారణంగా ఏ ప్రాంతంలోనైనా ఒక ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే సి.ఎస్.ఆర్ నిధులను ఆ ప్రాంత అభివృద్ధికి,మాలిక సదుపాయాలు సమకూరుస్తారని ఆయన తెలిపారు. మెగా కంపెనీ యాజమాన్యానికి కూడా ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి,కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ క్షేత్రల అభివృద్ధికి కేటాయించాలని కోరుతున్నామని,ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాంత అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,యువత అధ్యక్షులు పూదరి రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుమాల మంజుల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గంధ్ర శ్రీకాంత్ రావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గోళ్ళ తిరుపతి,సహకార సంఘం జిల్లా మాజీ సభ్యులు పొనుగోటి రామ్మోహన్ రావు, ఎండపల్లి, వెల్గటూర్ సహకార సంఘం అధ్యక్షులు గూడ రాంరెడ్డి, గోలిరత్నాకర్, మాజీ సర్పంచులు కొంగల జగదీశ్వర్ రెడ్డి, మెరుగు మురళి గౌడ్, కొంగల చంద్రారెడ్డి, మెరుగు నరేష్, బందేలా ఉదయ్, గుండాటి సందీపరెడ్డి, నల్ల తిరుపతి,ఆలయ ఈ.వో కాంత రెడ్డి, అర్చకులు సంజీవ్ శర్మ, నాగరాజ్ శర్మ, కార్తీక్ శర్మ, సిబ్బంది రాజయ్య, రామగిరి నందయ్య, నాయకులు పాల్గొన్నారు

## పాఠశాల స్థాయి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలి: కలెక్టర్ పమేలా సత్పతి

- తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయం సందర్శన
- బ్యాచ్‌ల వారీగా విద్యార్థులను ట్రాఫిక్ అవగాహన పార్కుకు తీసుకురావాలని ఆదేశం






**కరీంనగర్ జిల్లా,జనవరి30(పీసిడబ్ల్యూ న్యూస్):** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా గురువారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా చొక్కారావు పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విద్యార్థులకు అనుభవ పూర్వక శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్, ఫుట్ పాత్ లు, స్పీడ్ బ్రేకర్స్, నో ఎంట్రీ, వన్ వే నీ గురించి వివరించే చిత్రాలు ఏర్పాటు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులను బ్యాచ్ ల వారీగా ఈ పార్కు కు తీసుకొచ్చి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల నుంచి నామమాత్రపు ఫీజు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉచితంగా ఇక్కడకు తీసుకురావాలన్నారు.దీంతో రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో విద్యార్థులకు తెలుస్తుందన్నారు. ఈ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించి అధునాతనంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ అవగాహన పార్కులో తెలుసుకున్న విషయాలను ఆచరించాలన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాధాన్యతను ఇళ్లకు వెళ్లి తమ తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా మండలాల్లోని ప్రతి పాఠశాల విద్యార్థులను ఇక్కడకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఈఓకు సూచించారు.అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం అన్ని పాఠశాలల విద్యార్థులను ఇక్కడకు తీసుకొస్తే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.పాఠశాల నుంచి బస్సులో తీసుకొచ్చి.. మళ్లీ బస్సులో నే వారి పాఠశాల వద్ద దించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీటీసీ పురుషోత్తం, డీటీఓ చక్రవర్తి శ్రీకాంత్, డీఈఓ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, ఎంవీఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు

## నూతన సాఫ్ట్ వేర్ కంపెనీనీ ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు...



**కరీంనగర్ టౌన్, జనవరి 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కొండా సత్య లక్ష్మి గార్డెన్స్ లో నూతన సాఫ్ట్ వేర్ కంపెనీనీ ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు,మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...కరీంనగర్ జిల్లా యువత ఉపాధి అవకాశాల కోసం బయటకు వెళ్ళకుండా ఇక్కడికే కంపెనీలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నాం.. ఇక్కడ ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయి. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది, ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దావోస్ వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. దానిని కూడా విమర్శిస్తూ నీచ పరిస్థితికి దిగజారుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు,



# మహాత్ముని ఆశయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు

**• బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్**



**బయ్యారం,జనవరి 30(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోల్పోయి 420 రోజులు అవుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు.కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని,రాష్ట్ర ప్రజలు కెసిఆర్‌ను ప్రతి రోజు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420రోజులు గడుస్తున్న హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని, మహాత్మాగాంధీ ఆశయాలకు వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ..ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తుందని ఎద్దేవా చేశారు. పంటలు పండించిన రైతులకు మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు.కేసీఆర్ హయాంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించారని, రైతు భరోసా రాక,రుణమాఫీ జరగక నిస్పృహకు గురైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని తన చాంబర్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే థియరీ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు 40 కేంద్రాలు, థియరీ పరిక్షలు 20 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. థియరీ పరీక్షలకు గాను జిల్లాలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో 4392 మంది రెండవ సంవత్సరంలో 4910 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ కృష్ణవేణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి డి.ఎం. ఎం. శివప్రసాద్, విద్యాశాఖ ఎ.సి.జి.ఈ ఎం. శ్రీరాములు,పోస్టల్ అధికారి గోపాలకృష్ణ, మునిసిపల్ డి.ఈ సి.హెచ్. ఉపేందర్, ఎన్.పి.డి.సి.ఎల్ అధికారి బి. రాజ్యలక్ష్మి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు

**• ముఖ్య అతిథిగా పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



మహబూబాబాద్ జిల్లాతొర్రూరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం పట్టణ ప్రధాన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.నాయకత్వం అంటే పదవులు కాదు, బాధ్యతలు అని గుర్తు చేస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసే విధంగా సత్సంకల్పంతో ముందుకు వెళ్లాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరి సమస్యలను పార్టీ స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ఎమ్మెల్యే నాయకత్వంలో ఇకపై ప్రతి కార్యకర్త నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై నమ్మకాన్ని పెంచాలని అన్నారు. ప్రతి నాయకుడు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తే మాత్రమే విజయాలు సాధ్యమవుతాయి అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రతినిధులు, పట్టణ అద్యక్షులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అల్గునూరు చౌరస్తాలో మంత్రి దుద్దిళ్లకు ఘనస్వాగతం



**కరీంనగర్ జిల్లా,జనవరి30(పీసీ డబ్ల్యూ న్యూస్):** దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి చేరుకున్న తరువాత తొలిసారిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అల్గునూరు చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులతో కలిసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువా కప్పి ఇండోర్ పూలమొక్క అందజేశారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు స్వాగతం పలికిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి,బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తమ్మనవేణి రమేశ్ యాదవ్, కంది లక్ష్మినారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, దుర్గాప్రసాద్, పోరండ్ల లక్ష్మారెడ్డి, నేరెళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయూ లక్ష్యం

**• ఘనంగా టీయూడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ**

**• టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి**



**హనుమకొండ, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తామని, జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుకు సాగుతున్నదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి తెలిపారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు.అక్రిడేషన్ లపై జరుగుతున్న దుష్ప్రచారం జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. అలాగే హెల్త్ కార్డుల సాధనకు కృషి చేస్తున్నామని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం దిశగా పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, యూనియన్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడేపల్లి మధు, హౌజింగ్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర నాయకులు కంకణాల సంతోష్,గడ్డం కేశవమూర్తి, పి. శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, నల్లాల బుచ్చిరెడ్డి, పి. విష్ణు వర్ధన్, ఎండి నయీం పాషా, గన్ను సంతోష్, రంజిత్, కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్, దండు మోహన్, ఎం. ఓదెలు,వాజిద్, టి. రవి, పి. రామారావు,ఖాదర్ పాషా పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపై కళా జాతా.



**బయ్యారం,జనవరి 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం గురువారం మండలంలో బయ్యారం, గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉప్పలపాడు, ఎస్ పి తండా, సింగారం గ్రామాలలో జిల్లా డిపిఆర్ఓ ఆద్వర్యం లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు రవీందర్ గౌడ్, కొమిరె వెంకన్నల ద్వారా కళాజాతా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ కార్యక్రమాలైనా పరిసరాల పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులు మలేరియా డెంగ్యూ,చికెన్ గునియా ఫైలేరియా, హెచ్ఐవి ఎయిడ్స్, భ్రుణ హత్యలు, సాధారణ ప్రసవాలు గురించి పాటల రూపంలో అవగాహన కల్పించారు.ఎస్పి తండా, సింగారం గ్రామాలలో జరిగిన కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా వుందని, వైద్య పరికరాలను మంచి అవసరాలకు మాత్రమే ఉపయోగించు కోవాలని, సమాజములోని ప్రతి పౌరుడు బాధ్యత వహిస్తూ కాలువలలో, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం వేయకుండా గ్రామ పంచాయతీ వారి కుండీలలో మాత్రమే వేసి వారి గ్రామాలను పరిశుభ్రముగా వుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో గంధంపల్లి వైద్యాధికారి ఉస్మాన్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు పురుషోత్తం, స్థానిక ఎం ఎల్ హెచ్ పి, పవన్, అశోక్, సూపర్వైజర్ కృష్ణ చైతన్య, అన్నామేరి, స్టానిక గ్రామ కార్యదర్శి రాంబాబు, ఆరోగ్య కార్యకర్త సుధారాణి, కవిత, సుజాత, ఆశా కార్యకర్తలు, కళాజాత బృందం, కొమిరె వెంకన్న, రవీందర్ గౌడ్ సత్యనారాయణ, నరేష్ యుగంధర్, రాజ్యలక్ష్మి, కీర్తి, రోజా రాణి, ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ ప్రార్థన మందిరాన్ని నిర్మించారని వెంటనే తొలగించాలి: హిందూ సంఘాల నాయకులు వినతి

**జగిత్యాల, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలో సర్వేనెంబర్ 241 గల భూమిలో అక్రమంగా ఓ ప్రార్థన మందిరాన్ని నిర్మించి అందులో ప్రతిరోజు ప్రార్థనలు చేస్తూ అన్య మతం ప్రచారం చేస్తూ అక్కడున్న ప్రజలకి మతమార్పిడిలు చేస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్ కి అక్రమంగా కట్టినటువంటి ప్రార్థన మందిరాన్ని ని తొలగించాలని హిందూ సంఘాల నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ సహ కార్యదర్శి గాజోజు సంతోష్ హిందూ వాహిని రాష్ట్ర సంపర్క ప్రముక్ వేముల సంతోష్ ఇటునేని రమేష్ రాగిల్ల సత్యనారాయణ గంగాధర్, రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు







# నాటు సారాపై విస్తృత దాడులు

**- ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి**

**ఖానాపురం, జనవరి 30, (పీసీడబ్ల్యూ న్యూస్):** నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలోని నాజీ తండా లో తెల్లవారుజామున విస్తృత తనిఖీలను నిర్వహించి నాటు సారా తయారీదారులను పట్టుకోవడం జరిగింది. ఈ దాడులలో 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 1000 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి నలుగురు వ్యక్తుల పైన కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ అధికారులు సీఐ నరేష్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రమాదేవి, పోలీస్ ఎస్ఐ రఘుపతి వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఖానాపూర్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# టెక్ జెనీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు...



**కరీంనగర్,జనవరి30 (పీసీడబ్ల్యూ న్యూస్):** దావోస్ పర్యటన ముగించుకుని జిల్లా కేంద్రమైన కరీంనగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, నేడు కరీంనగర్ లోని KSL గార్డెన్స్ లో టెక్ జెనీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించండి

**• అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం,**

**• వెల్గటూర్, ఎండపల్లి బా.రా.స అధ్యక్షులు చెల్లూరి రామచంద్రన్ గౌడ్, సింహాచలం జగన్.**

**వెల్గటూర్ జనవరి 30 (పి.సి.డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి బారాస అధ్యక్షులు చల్లూరి రామచంద్రన్ గాడ్ సింహాచలం జగన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని గురువారం వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయిన సందర్భంగా ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒక్క శాతం కూడా నెరవేర్చలెదు అని వినతి పత్రంలో రాసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకుండా, రైతులను, మహిళలను, విద్యార్థులను, యువకులను, అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు వారి స్వంత ఆస్తులు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ, ప్రజలకు ఏ విధమైన అభివృద్ధి చేయడం లేదు అని వినతి పత్రం సమర్పించారు. మాజీ ఎం.పీ.పీ కనమల్ల లక్ష్మీ లింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పత్తిపాక వెంకటేష్, మాజీ ఎం.పీ.టీ.సీ గాజుల మల్లేశం, బా.రా.స ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మూగల సత్యం, కుమ్మరి వెంకటేష్, ఓల్లాల విజయలక్ష్మి, రంగు తిరుపతి గౌడ్, కుశనపల్లి రాజమణి, భోగ రాజయ్య, కూశనపల్లి రవి,ఎర్రోళ్ల మహేష్, గంధం భాస్కర్, దుర్గం కృష్ణ, పడిదం వెంకటేష్, షేక్ దస్తగిరి, అలుగునూర్ సతీష్, అల్కక వెంకటేష్ బందెల సతీష్, భూసారపు అనిల్, అరికిల్ల మహేందర్, మంతెన లక్ష్మణ్, పాల్గొన్నారు.



# ఓ మహాత్మా-ఈ అసమర్ధ ప్రభుత్వం కళ్లు తెలపించు.

# ఈ దద్దమ్మ కాంగ్రెస్‌కు దారి చూపించు..

**● ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు**



**జగిత్యాల, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఈరోజుతో 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల భావి చౌరస్తా వద్ద గాంధీ విగ్రహానికి వినతి పత్రం జిల్లా బిఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జాతిపిత మహాత్మాగాంధీ కి, శిరస్సు వంచి పాదాభివందనాలు. ఈ అసమర్ధ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు మహాత్మా మీ ఆరుగుకాదల్లో స్వరాష్ట్రాన్ని సాధించ, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ సదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మారి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్దిదిద్దాం. అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ గ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించిఊరించ చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు, ఓవైపు రుణమాఫీ మోసం. మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది ఈ కాంగ్రెస్ సర్కారు. మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయి. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికిఏడాదైనా ఉలుకూ పలుకూ లేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారు. చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారు. 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదు. ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను. 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను. ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నాము. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ బిడ్డను సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలు చేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లం మల్లేష్,అర్బన్ రూరల్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్ ఆనంద రావు,నాయకులు గంగారెడ్డి వెంకటేశ్వర్లు నక్క గంగాధర్ నాడెం శంకర్ రిజ్వన్ దేవేందర్ నాయక్ బుర్ర ప్రవీణ్ గౌడ్ రాజన్న మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి,భక్కషెట్టి లక్ష్మీ యూత్ నాయకులు హరీష్ సనిత్ రావు,ప్రణయ్ ప్రతాప్ భగవాన్ వెంకట్ భూమేష్ ఆసిఫ్ వేణు మాధవ్ ఫాహాడ్ అజయ్, సాయి చందు శ్రీనివాస్ నవీన్ పెండం చిన్న గంగాధర్,గంగాధర్ తరుణ్ లక్షమన్ రాము, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్థంతికి ఘన నివాళి అర్పించిన ఝూన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 30(పిసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాతొర్రూరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి ను పురస్కరించుకొని, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ గారు దేశానికి అందించిన అసమానమైన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అహింసా మార్గంలో నడుచుకుంటూ భారత స్వాతంత్ర్య పోరాటాన్ని విజయవంతం చేసిన మహోన్నత నాయకుడిగా గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.గాంధీ సిద్ధాంతాలను అనుసరించడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన మార్పును తెచ్చుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గాంధీ ఆలోచనలు, సిద్ధాంతాలు మరింత అవసరమైనవని అన్నారు. ప్రజా జీవితంలో సత్యం, అహింస, నైతికత, సమానత్వం వంటి విలువలను పాటించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల నాయకులు, సీనియర్ నాయకులు, యువనేతలు, కార్యకర్తలు, ఇతర గౌరవనీయులు పాల్గొని మహాత్మా గాంధీ సేవలను స్మరించుకున్నారు.

## అహింస సత్యాగ్రహాలే మహాత్ముని ఆయుధాలు






**జగిత్యాల, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో మౌనం పాటించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి జిల్లా కలెక్టరేట్ సమావేశా మందిరంలో కలెక్టరేట్ అన్ని శాఖల సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ పాటు అదనపు కలెక్టర్ బి ,ఎస్ లత గౌతమ్ రెడ్డి కలసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టరేట్ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## బేగావతు తండాలో భారీ చోరి..!



**సీరోలు జనవరి 30(పిసిడబ్లూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మోద్గులగూడెం శివారు బేగావతు తండా గ్రామ పంచాయతీ కి చెందిన భుక్యా మంగమ్మ వీరన్న ఇంట్లో రూ 9 లక్షల రూపాయల నగదు దోచుకుపోయారని భాదితులు విలపిస్తూ తెలిపారు..ఈ సంఘటన విషయం తెలుసుకున్న సీరోలు ఎస్సై సిహెచ్ నగేష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు..



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తలకు రక్షణ కవచాల పంపిణీ

**● ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్**






**తొర్రూరు ప్రతినిధి, జనవరి 30(పిసీడబ్ల్యూ న్యూస్):** ప్రాణం అంటే ప్రతి ఒక్కరికి భయమే. అయినా కూడా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రయాణాలను కొనసాగిస్తారు. ఇంటిలో నుండి బయటికి వెళ్లే ముందు భార్య పిల్లలకు టాటా చెబుతూ చిరునవ్వుతో బయటికి వెళ్లేవారు ఆ ఆనందంలో తలకు రక్షణ కల్పించుకోవాలని ఆలోచన ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వెళుతూ ప్రాణాల పైకి తెచ్చుకుంటారు. తలకు హెల్మెట్ ధరించి వెళ్లాలని తెలిసినప్పటికీ కూడా కుటుంబ సభ్యులు గుర్తు చేస్తున్న ఐదు నిమిషాలు అని చెప్పి అనంత లోకాలకు వెళ్లేవారు కొందరు ఉంటారు?. ఎవరికి ప్రాణహాని కలగకూడదని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆప్ తోరూరు ఆధ్వర్యంలో నిర్వహించిన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తొర్రూర్ సీఐ గణేష్ పాల్గొన్నారు.రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన పెంచేందుకు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం హెల్మెట్లు పంపిణీ గురువారంచేయడం జరిగింది. లెన్స్ క్లబ్ అధ్యక్షుడు చిదురాల నవీన్ కుమార్ స్వయంగా హెల్మెట్లు అందజేస్తూ, వాహనదారులకు రక్షణా అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా తొర్రూరు పట్టణ సీఐ గణేష్ ప్రసంగిస్తూ రహదారి వెంట వెళుతున్నామని ఆనందం తిరిగి ఇంటికి వచ్చేవరకు రక్షణ సూత్రాలను పాటిస్తూ ప్రయాణాలు చేసే వారు కొందరు అయితే రోడ్డుపై నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ వారి ప్రాణాలకే కాకుండా ఇతరులకు కూడా ప్రాణహాని తలపెట్టేవారు కొందరు లేకపోలేదు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలను తగ్గించడానికి హెల్మెట్ ధరించడం కీలకమని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడే చర్యల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు చిదురాల నవీన్ కుమార్ తీసుకున్న ఈ మంచి ప్రయత్నాన్ని వారు అభినందించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.స్థానిక పోలీసు అధికారులు పాల్గొని, వాహనదారులకు కీలక సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, పోలీస్ సిబ్బంది , యువత, మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్,కోశాధికారి లయన్ శంకర్,లయన్ వజి న పెల్లి శ్రీనివాస్,లయన్ దామెర సరేష్,పి జెడ్ సి లయన్ ప్రతాపని వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు లయన్ తమ్మెర విశ్వేశ్వర రావు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ 60 హెల్మెట్లను పంపిణీ చేశారు. హెల్మెట్ తీసుకున్న వారందరూ కూడా లైన్స్ క్లబ్ సభ్యులకు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## రోటరీ క్లబ్ హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాంప్



**హనుమకొండ, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజిపేట్ మండలం బట్టుపల్లి గ్రామంలో గురువారం రోజున రోటరీ క్లబ్ అఫ్ హనంకొండ, హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉచిత క్యాంప్ నిర్వహించడం జరిగినది రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షారు ప్రభాకర్ మాట్లాడుతూ సరైన పోషకాహారం తీసుకోకపోవడం, పని ఒత్తిడి, ఆలసట, మానసిక సమస్యల కారణంగా మహిళలను ఇటీవల కాలంలో అనేక ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. ప్రధానంగా గైనిక్ సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. స్త్రీలలో వచ్చే గైనిక్ సమస్యలు,బట్టి టెస్టులు చేయించుకోవాలనీ అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గైనకాలజిస్ట్ మేడం అమితా అల్గోజు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పంచడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా జనవరి మాసాన్ని గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నారు. మహిళల్లో క్యాన్సర్ అనగానే ముందుగా గుర్తొచ్చేది రొమ్ము క్యాన్సరే. ఆ తర్వాత సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్). నిజానికి, గర్భాశయ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్ హెచ్ ఓ) గుర్తించింది. ఇక మన దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 ఏళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోంది. ఎక్కువ ఈ వైరస్‌ను గుర్తించి నివారించకపోతే ఇది గర్భాశయ క్యాన్సర్‌కు దారి తీస్తుంది. అదే సరైన సమయంలో దీన్ని గుర్తిస్తే గర్భాశయ క్యాన్సర్‌ను సులభంగా నివారించవచ్చునని మహిళలందరికీ అవగాహన కల్పించడం జరిగినది మహిళలందరికీ ఉచితముగా టెస్టులు చేయించి మందులు ఇవ్వడం జరిగినది గ్రామ పార్టీ అధ్యక్షుడు స్వామి, సదానందనం రోటరీ క్లబ్ సభ్యులు మాదాల సతీష్, చారి, వేణు, కుమార్, కార్తీక్, సతీష్, ఆర్ పి లు విజయలక్ష్మి,జ్యోతి,శ్రీలత, శృతి, తదితరులు పాల్గొన్నారు

## కోడ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి

**● తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 30(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్‌తిమ్మాపూర్ మండలం లోని రాజకీయ పార్టీలకు సంబందించిన కోడ్ ఉల్లంఘన విషయంలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేసారు.మండలంలోని రాజీవ్ రహదారి వెంట ఉన్నటువంటి రాజకీయ పార్టీల ఫ్లెక్సీ లను, హోర్డి ంగ్ లను, గోడ రాతలను తొలగించాలని అలాగే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కమాన్ పై పార్టీ గుర్తులతో ఉన్న స్టిక్కర్ లను కూడా తొలగించాలని పిర్యాదు లో కోరారు. కోడ్ ఉల్లంఘన నిబంధనలు పాటించేలా వివిధ రాజకీయ పార్టీలకు నాయకులకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఇన్వార్డ్ సెక్షన్ లో పిర్యాదు సమర్పించారు. బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్,మండల కార్యదర్శి సునీల్ రెడ్డి, అందె శేఖర్, బుడిగె మహేష్,ఉప్పులేటి ప్రవీణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పకృతి వనంలో అక్రమ కట్టడం పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేత

**రామడుగు, జనవరి 30 (పిసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో స్థలాన్ని ఆక్రమించి రాత్రికి రాత్రే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నిర్మాణం చేపట్టగా గ్రామం నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై స్పందించిన గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ బుధవారం పోలీసు బందోబస్తు నడుమ అక్రమ కట్టడాన్ని కూల్చివేశారు. కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టినందుకుగాను కట్టడాన్ని కూల్చివేసామని తెలిపారు.

## మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వినతి పత్రాన్ని అందించిన తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 30(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు గడిచిన నేపథ్యంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చలేదని నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలుఈ మేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో గల గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపిన తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులుమండల అధ్యక్షులు రావుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు అవుతున్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారుబిఆర్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి ఆయన విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, రైతాంగానికి తీరని అన్యాయం చేసిందన్నారు, మహాత్మాగాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా జ్ఞానోదయం కలిగించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి,నాయిని వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు ఎడ్ల నారాయణ రెడ్డి, మడుపు శ్రీనివాస్ రెడ్డి,పొన్నాల సంపత్, మాతంగి లక్ష్మణ్,బొర్ర రవి, అడిచెర్ల సత్యం,కొంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన చెన్నూరు శాసనసభ్యులు

**రామకృష్ణ పూర్,జనవరి 30(పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లో నిర్వహించిన మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం మందమర్రి, మంచిర్యాల లో వివిధ పత్రికల నూతన సంవత్సర క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులు గాంధిజీ ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్ముడ్ని ఆదర్శంగా తీసుకోవాలని, భాపూజీ చూపిన బాటలో నేటితరం నడస్తు అయన ఆశయాలను కొనసాగించాలని, దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆణిముత్యం,సత్యం,అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడు, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి,జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ గొప్ప యోధుడు అని అన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు

● మహాలక్ష్మి వెంకటనర్సయ్య





**ఖానాపూరం, జనవరి 30,(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ అసమర్థతపై కళ్లు తెరవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య,డీసీఎంస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఓ మహాత్మా మీ అడుగుజాడల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్పూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం. అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30 న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్, డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించి, ఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించిందని, చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు. ఓవైపు రుణమాఫీ మోసం మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది ఈ కాంగ్రెస్ సర్కారు. మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారని అన్నారు . వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూ పలుకూ లేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారని అన్నారు. యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారని దుయ్యాబట్టారు .చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారని అన్నారు .యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారని అన్నారు. 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ,మితిమీరిపోతున్నాయని, గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని అన్నారు.గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారని, అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదని హేద్దేవ చేశారు.ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నాము. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నామని తెలిపారు. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**రామడుగు, జనవరి 30(పిసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. రామడుగు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మాట్లాడుతూజాతిపిత మహాత్మా గాంధీ. అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేఛ్చా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు. ఆ మహనీయుని వర్ధంతి (జనవరి 30)నిఅమరవీరుల దినోత్సవంగా ఎందుకు జరుపుకుంటారు. సర్వజన హితం నా మతం.. అంటరానితనాన్ని అంత: కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం జాతిపిత మహాత్మా గాంధీ మాటలివి. నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు. అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు1948 జనవరి 30వ తేదీన బిర్లా హౌస్ వద్ద నిండా ద్వేషాన్ని నింపుకున్న నాథూరామ్ గాడ్సే అందరూ చూస్తుండగా మహాత్ముడిపై కాల్పులు జరిపాడు. హే రామ్ అంటూ ఆమహనీయుడు ప్రాణాలు విడిచాడు. ఇవాళ ఆ మహాత్ముడి 76వ వర్ధంతి. మహాత్ముడి వర్ధంతి రోజును దేశం మొత్తం షహీద్ దివస్‌గా జరుపుకుంటుంది. దేశ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, రక్షణ శాఖ మంత్రి అందరూ ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు.రోజూ చేసే ప్రార్ధనల నుంచి బయటకు వస్తుండగా నాథూరామ్ గాడ్సే.. గాంధీని కాల్చి చంపాడుజాతిపితగా కీర్తించిన గాంధీ ప్రాణాలర్పించిన రోజు కావడంతో మార్టిర్స్ డే అంటే షహీద్ దివస్ జరుపుకుంటుంటాం. గాందీ చేసిన పోరాటం ప్రపంచమంతటినీ ఆకర్షించింది.. కదిలించింది. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమై నిలిచింది. అందుకే ఆ మహాత్మునికి గుర్తుగా..జ్ఞాపకంగా ఆయన వర్ధంతిని షహీద్ దివస్‌గా జరుపుకుంటూ వస్తున్నాం అన్నారుఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్లిమాజీ సర్పంచ్ కోల రమేష్ కాడే శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురాం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి బాబు రవి లక్మన్ నరసింగం సీనియర్ నాయకులు కాడే శంకర్ నరసింగం నీలం లక్ష్మణ్ నీలం దేవ్ కిషన్ రామడు గు మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఆసిఫ్ బాపురాజు బాబాతదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా సభను విజయవంతం చేయండి

● లక్ష డప్పులు వెయ్యి గొంతుల పోస్టర్ ఆవిష్కరణ చేసిన సినీ గేయరచయిత మిట్టపల్లి సురేందర్





**చిట్యాల, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నేరెళ్ల ఓదెలు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొడ్డి శంకర్ నాయకులు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంది అవార్డు గ్రహీత సినీ గేయ రచయిత మిట్టపెల్లి సురేందర్ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి ఫిబ్రవరి 7వ తారీకున హైదరాబాదులో జరగబోయే సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో ఈ సభను ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ,ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు పుట్ట బిక్షపతి ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కటుకూరి మొగలి ,ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు జేరిపోతుల ఓదెలు ,ఎమ్మార్పీఎస్సీ జిల్లా కళాబృందం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ జిల్లా జానపద గేయ రచయిత దాసారపు నరేష్ ,ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్, మిట్టపల్లి మిత్రమండలి అధ్యక్షులు పుల్ల సతీష్ మొలుగురి వంశీ ,ఆరెపల్లి తిరుపతి ,గోల్కొండ కుమార్ ,కలికోట రాజపోశయ్య , డప్పు రాజు, కాట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



## గాంధీ విగ్రహానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూడూరి మణెమ్మ మల్లేశం వినతి

**రామడుగు, జనవరి 30 (పిసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూడూరి మనమ్మ మల్లేశం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి 45 రోజులు అయినా సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చినందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారుఈ సందర్భంగా మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాళీ మాటల ప్రభుత్వం గానే ఉన్నది తప్ప సామాన్యునికి ఇప్పటికీ ఎలాంటి ఒక్కహామీ కూడా నెరవేర్చలేదని వారు ఇచ్చిన హామీలు మాటలు కోటలు దాటుతున్నాయి ఆచరణ మాత్రం ఉండట్లేదు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కుటుంబానికి 20 కిలోలు ఉన్న బియ్యాన్ని ఎత్తివేసి కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి ఆరు కిలోల బియ్యం కేసీఆర్ ప్రభుత్వం లో ఇచ్చారు ఇప్పుడు రేషన్ కార్డుల జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమంలగా చేస్తున్నారు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి 50% కూడా మాఫీ చేయలేదు కెసిఆర్ గారి ప్రభుత్వం ఉన్నప్పుడు లాక్ డౌన్ నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను కూడా ఎదుర్కొని 28,275 కోట్ల రుణమాఫీ చేసిండు రైతుబంధు సంవత్సరానికి రెండు విడతలుగా క్రమం తప్పకుండా ఎకరాకు పదివేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతులు అకౌంట్లో జమ చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ హామీలను నమ్మి మీరు అధికారంలోకి వచ్చి 420 రోజులలో 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు ఆటో డ్రైవర్లు వందమందికి పైగా ఆత్మహత్యలు చేసుకున్నారు గురుకులాలలో మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కల్తీ ఆహారం తిని 55 మంది పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు మా ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ చేనేతలకు ఉపాధి కల్పించేవారు ఇప్పుడు ఆడపడుచులకు చీరలు లేవు చేనేతలకు ఉపాధి లేదు ఇప్పటికి చేనేతలు 30 మంది పైగా ఆత్మహత్య చేసుకున్నారు ఇకనైనా దొంగ హామీలు దొంగ వాగ్దానాలు బందు చేసి ప్రజలకు మేలు జరిగే విధమైన పాలన అందియ్యాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూరు మల్లేశం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రేణికుంట అశోక్ బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లేశం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల నాయకులు బుధారపు కార్తీక్ దాసరి శంకర్ సిపల్లి మధు బండపల్లి బాపురాజు ఆరెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# స్క్రిప్ట్ డిస్కషన్స్ కోసం.. వరుణ్ తేజ్-మేర్లపాక గాంధీ



చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ ఈ మెగా యాక్టర్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వీటీ15 సినిమాను ప్రకటించాడని తెలిసిందే. రీసెంట్‌గా వరుణ్ తేజ్‌కు పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ వీటీ15 ఫస్ట్ లుక్ షేర్ చేయగా వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి ఫొటోల రూపంలో బయటకు వచ్చింది.ప్రీ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి. వరుణ్ తేజ్ అండ్ మేర్లపాక టీం స్క్రిప్ట్ డిస్కషన్స్‌లో ఉంది. ఇంతకీ మరి వరుణ్ తేజ్ టీం ఎక్కడికెళ్లిందో తెలుసా..?. వీటీ 15 టీం ప్రస్తుతం వియత్నాంలో ఉంది. కథా చర్చలతోపాటు లొకేషన్ల వేట కూడా పూర్తి చేసిందని ఇన్ సైడ్ టాక్. అంతేకాదు మార్చి మొదటి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానుందని ఇన్‌సైడ్ టాక్. వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుంది. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని ఫస్ట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. పోస్టర్‌లో వేట హాస్యాస్పదంగా మారితే అంటూ రాసిన క్యాప్షన్ ఆసక్తిని పెంచేస్తుంది. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మేర్లపాక. ఈ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలతోపాటు క్యూరియాసిటీ పెరిగిపోతుంది.

# ఎన్టీఆర్‌ను కలవాలన్నదే నా కూతురి చివరి కోరిక..! సోషల్ మీడియాలో తల్లి లేఖ వైరల్..!



యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు యూత్‌లో భారీగానే ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. ఓ వైపు సినిమాల్లో తనదైన నటనతో ఆకట్టుకుంటూనే మరో వైపు.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి మన్ననలు అందుకుంటున్నాడు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో బెడ్‌పై ఉన్న పలువురు తమ అభిమాన నటుడిని చూడాలని, చివరిసారిగా మాట్లాడాలని ఉందంటూ తమ కోరికను వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన ఓ యువతి క్యాన్సర్‌తో బాధపడుతున్నది. చివరిసారిగా అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌ను కలవాలని ఉందని.. ఈ మేరకు ఆయనను కలిసేలా సహాయం చేయాలని మంత్రి కోమటిరెడ్డికి ఆమె తల్లి లేఖ రాసింది. ప్రస్తుతం ఈ లేఖ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నది.వివరాల్లోకి వెళితే.. హుజూరాబాద్‌కు చెందిన స్వాతి (25) అనే యువతి క్యాన్సర్‌తో పోరాడుతుందని లేఖలో ఆమె తల్లి రజిత పేర్కొంది. తన కూతురు బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతుందని.. ఎన్టీఆర్‌ను కలిసి మాట్లాడడమే తన చివరి కోరిక అని వాపోయింది. నటుడిని కలిసే అవకాశం కల్పించాలని మంత్రి కోమటిరెడ్డిని రజిత కోరింది. అయితే గతంలో కౌశిక్ అనే అభిమాని క్యాన్సర్‌తో పోరాడుతున్న సమయంలో ఎన్టీఆర్ వీడియోకాల్ చేసి ధైర్యం చెప్పాడు. అలాగే, రూ.20లక్షల ఆసుపత్రి బిల్లు సైతం భరించాడు. ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే చివరిసారిగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర'లో నటించాడు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లో 'వార్-2' మూవీలో నటిస్తున్నాడు. ఈ మూవీ ఏడాది ఆగస్టులో విడుదల కానున్నది. అలాగే, దేవర-2తో చేయనున్నాడు.

# విల్లు ఎక్కుపెడుతూ డప్పు వాయించిన పవన్ కల్యాణ్



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్‌కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిసిందే. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది.

హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ముందుగా చెప్పిన ప్రకారం మేకర్స్ పవన్ కల్యాణ్ పాడిన ఈ పాటకు సంబంధించిన బీటీఎస్ వీడియోను షేర్ చేశారు.

పవన్ కల్యాణ్ స్టూడియోలో వీరమల్లుగా విల్లు ఎక్కుపెడుతూ.. మరోవైపు దప్పు వాయిస్తూ ఏం గుల్ఫామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పాడుతున్న పాట సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ నిర్మిస్తున్నారు.

# వారి ఫొటోలు తీయొద్దు.. సైఫ్‌పై దాడి వేళ మీడియాకు కరీనా కీలక విజ్ఞప్తి



బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీ ఖాన్ పై దాడి ఘటన నేపథ్యంలో మీడియాకు సైఫ్ భార్య, స్టార్ నటి కరీనా కపూర్ కీలక విజ్ఞప్తి చేశారు. తమ పిల్లల ఫొటోలు, వీడియోలు తీయొద్దంటూ ఫొటో గ్రాఫర్లను కోరారు. కరీనా కపూర్ పీఆర్ టీమ్ మంగళవారం ముంబైలో ఫొటోగ్రాఫర్లతో సమావేశమయ్యారు.సైఫ్ కరీనా కపూర్ పిల్లలు తైమూర్ అలీ ఖాన్ జహంగీర్ (జెహ్) అలీ ఖాన్ ఫొటోలను తీయొద్దని కోరారు. స్కూల్‌కు వెళ్తున్న సమయంలో, బర్త్‌డే వేడుకల్లో, క్రీడా కేంద్రాల్లో ఇలా ఎక్కడ కనిపించినా వారి ఫొటోలు తీయొద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కరీనా, సైఫ్ అలీ ఖాన్ ఫొటోల కోసం కూడా వారి ఇంటి ముందు గుమిగూడొద్దని కోరింది. ఏదైనా మూవీ ఫంక్షన్‌లలో వారి ఫొటోలను తీసుకోవచ్చని పీఆర్ టీమ్ సూచించింది.సైఫ్ అలీఖాన్‌పై ఈ నెల 16న దాడిన జరిగిన విషయం తెలిసిందే. బాంద్రాలోని నటుడి నివాసంలో చోరీకి వచ్చిన దుండగుడు సైఫ్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో నటుడిని కుటుంబ సభ్యులు లీలావతి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

కంటిన్యూ

## సూపర్‌హిట్స్ ఇచ్చినా నాకు మర్యాద దక్కడం లేదు: అనిల్ రావిపూడి

ఈ సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' ఎలాంటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ముఖ్య తారలుగా నటించిన ఈ చిత్రం హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా విజయం సాధించింది. సినిమా విడుదలై మూడో వారంలోకి ప్రవేశించిన ఈ చిత్రం వసూళ్లు ఏ మాత్రం తగ్గలేదు. ఇక ఈ చిత్రంతో దర్శకుడిగా అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి.'పటాస్' సినిమాతో దర్శకుడిగా ఇంట్రడ్యూస్ అయిన ఈ యువ దర్శకుడు ఆ తరువాత సాయి ధరమ్ తేజ్‌తో సుప్రీమ్, రవితేజతో రాజా ది గ్రేట్, వెంకీ, వరుణ్‌లతో ఎఫ్-2, మహేష్‌తో సరిలేరు నీకెవ్వరు, వెంకీతో ఎఫ్-3, బాలకృష్ణతో 'భగవంత్ కేసరి' చిత్రాలు తెరకెక్కించాడు. ఇప్పుడు తాజాగా వెంకటేష్‌తో సంక్రాంతికి వస్తున్నాం అయితే ఈ ఎనిమిది చిత్రాల్లో రెండు యావరేజ్ సినిమాలు కాగా మిగతా ఆరు సినిమాలు మంచి విజయాలు సాధించినవే. ముఖ్యంగా సంక్రాంతికి వస్తున్నాం చిత్రం బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గా కొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. అయితే తను ఇంత సాధించిన తనకు తెలుగు సినీ పరిశ్రమలో సరైన రెస్పెక్ట్ లేదని క్రిటిక్స్ కూడా తనకు ఇవ్వాల్సినంత గౌరవం ఇవ్వట్లేదని చెబుతున్నాడు అనిల్ రావిపూడి.ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తను తన అసంతృప్తిని



వ్యక్తపరిచాడు ఆయన మాట్లాడుతూ " ఎనిమిది సక్సెస్‌లు వచ్చినా నాకు తెలుగు సినీ పరిశ్రమలో,క్రిటిక్స్ దృష్టిలో సరైన గుర్తింపు లేదు. రావాల్సినంత రెస్పెక్ట్ రావడం లేదు. అది ఎందుకో నాకు తెలియదు. కానీ నాకు ప్రేక్షకులు అందించే ప్రేమే ముఖ్యం. వాళ్లు నా ప్రతి సినిమాను ఆదరిస్తున్నారు. అయితే నా విషయంలో సినీ విమర్శకుల తప్పు కూడా ఏమీ లేదు. వాళ్లకు నచ్చే సినిమాలు వేరుగా ఉంటాయి. మన సినిమాలు అందరికి నచ్చాలని నిబంధన ఏమీ లేదు. అయితే కొంత మంది దర్శకులకు చిన్న విషయంలో కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎలివేషన్ ఇస్తుంటారు. కానీ నా విషయంలో ఇన్ని విజయాలు సాధించిన ఎందుకో రావాల్సిన గుర్తింపు కూడా రావడం లేదు. కానీ అందరికి చివరిగా ఆడియన్స్‌కు సినిమా నచ్చితేనే అది సక్సెస్. ఆడియన్స్ టిక్కెట్స్ కొనుక్కొని సినిమాకు వెళ్లడం కావాలి. ఆ విషయంలో నేను నూటికి నూరుశాతం సక్సెస్. సంక్రాంతికి వస్తున్నాం సినిమా విజయంతో ఆడియన్స్ నా పై మరో సారి తమ ప్రేమను చూపారు. నా సినిమాల పట్ల వాళ్ల అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టి చెప్పారు. అయితే నా పట్ల ఉన్న కేర్‌లెస్ భావం ఇంతకు ముందుతో పోల్చితే ఇప్పుడు తగ్గింది. 'సంక్రాంతికి వస్తున్నాం' విజయంతో అది ఇంకా తగ్గిందని అనుకుంటున్నాను. ఫ్యూచర్‌లో నేను మరిన్ని గొప్ప విజయాలు అందించడానికి ప్రయత్నిస్తాను. సో. వాళ్లు అప్పుడైనా నా ప్రతిభను గుర్తించి రెస్పెక్ట్ ఇస్తారేమో చూడాలి' అంటూ తన మనసులోని ఆవేదనను అనిల్ రావిపూడి.

## మ్యూజిక్ డైరెక్టర్ కోటి కొత్త ఆల్బమ్.. కైలాష్ ఖేర్ వాయిస్‌తో అమ్మా నీ చరితం సాంగ్



మూడు దశాబ్ధాలకుపైగా సినీ ప్రయాణంలో చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, పవన్ కల్యాణ్‌తోపాటు చాలా మంది హీరోలకు సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించాడు మ్యూజిక్ డైరెక్టర్ కోటి ఈ సీనియర్ కంపోజర్ 2022లో వచ్చిన సెహరి, పగ పగ పగ సినిమాలతో నటుడిగా కూడా మారాడని తెలిసిందే. తాజాగా కోటి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిపై వాసవి సాక్షాత్కరం ఆల్బమ్‌ను రూపొందించాడు .ఈ ఆల్బమ్ నుంచి పాపులర్ సింగర్ కైలాష్ ఖేర్ పాడిన అమ్మా నీ చరితం వీడియో సాంగ్‌ను లాంచ్ చేయగా..

ఈ పాటకు మంచి స్పందన వస్తోంది. వాసవి సాక్షాత్కారం ఆల్బమ్‌పై పనిచేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని కోటి అన్నాడు. ఈ ఆల్బమ్ కోసం మేము ఆరు నెలలు కష్టపడ్డాము. ప్రతి పాటను భక్తితో చాలా జాగ్రత్తగా రూపొందించాన్నాడు కోటి . వేదం షణ్ముక శర్మ రాసిన ఈ పాటను కోటి-కైలాష్ ఖేర్ పాడారు.

## శివ కార్తికేయన్ 'పరాశక్తి' టైటిల్ టీజర్ రిలీజ్




మరో కొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆకాశం నీ హద్దురా లాంటి సూపర్ హిట్ అందుకున్న తెలుగు దర్శకురాలు సుధా కొంగం తన తదుపరి చిత్రం శివ కార్తికేయన్‌తో చేస్తున్న విషయం తెలిసిందే. రెడ్ జెయింట్, డాన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జయం రవి విలన్‌గా నటిస్తుండగా.. శ్రీలీల, అథర్వ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను వదిలారు.ఈ సినిమాకు దివంగత నటుడు శివాజీ గణేషన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం పరాశక్తి అనే టైటిల్‌ను పెట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక టీజర్ చూస్తే.. 1960, 70ల కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. శివకార్తికేయన్ ఇందులో స్టూడెంట్ లీడర్‌గా కనిపించబోతున్నాడు. సైన్యమై కదలిరా.. పెను సైన్యమై కదలిరా అంటూ శివ కార్తికేయన్ టీజర్‌లో చెప్పిన డైలాగ్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు.